కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● ఎమ్మెల్సీ కోటిరెడ్డి ● గుర్రంపోడ్‌లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

గుర్రంపోడ్, మే 3 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ మాయ మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. మరోసారి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, లేకుంటే ఆరు హామీలు కాదు కదా.. తెలంగాణ ఆగమాగం అవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జాలు పట్టిన పంట భూములు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బీళ్లుగా మారాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షుడు కుప్ప పృథ్వీరాజ్, నాయకులు వేముల యాదయ్య, నల్ల శ్రీరాములు, మల్లోజు నాగార్జునాచారి, కునూరి సైదిరెడ్డి, మేకల వెంకన్న,రఘుపతిరెడ్డి, నల్ల నందు, మృగశిర యాదయ్య, మారపాక గిరి, వంగూరి మహేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ వల్లపునేని అంజయ్య తండ్రి ముత్తయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి ముత్తయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

నోడల్ అధికారులు ఎన్నికల విధులు సక్రమంగా పాటించాలి

● కలెక్టర్ దాసరి హరి చందన

నల్లగొండ సిటీ : వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు తూచా తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే శాసనమండలి ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర ముఖ్య మన్నారు. అధికారులు వారి జిల్లాతో పాటు 12 జిల్లాలకు సంబంధించిన సమాచారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బంది నియామకం శిక్షణ బ్యాలెట్ పేపర్ ముద్రణ బ్యాలెట్ బాక్సులు పోలింగ్ కేంద్రాలు కౌంటింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఎన్నికల సిబ్బంది ఎండ దెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వరంగల్- ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్, నల్లగొండ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఎఫ్ఓ రాజశేఖర్ ఉన్నారు.

బంకాపురంలో చలివేంద్రం ప్రారంభం

బంకాపురంలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చిట్టిప్రోలు యాదగిరి

నిడమనూరు, మే 3 : అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బంకాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రతిరోజు మజ్జిగ, మంచి నీరు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాయపాటి పేరయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఫౌండేషన్ బాధ్యుడు గుండంరాజు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ చింతమల్ల ప్రమీలావెంకన్న, గుండా లింగయ్య, కుక్కడపు రమేశ్, బండారు రామయ్య, చిన్న సైదయ్య, చిన్న సత్యనారాయణ తదితరులున్నారు.

బంకాపురంలో చలివేంద్రం ప్రారంభం

నిడమనూరు, మే 3 : అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బంకాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రతిరోజు మజ్జిగ, మంచి నీరు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాయపాటి పేరయ్య, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఫౌండేషన్ బాధ్యుడు గుండంరాజు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ చింతమల్ల ప్రమీలావెంకన్న, గుండా లింగయ్య, కుక్కడపు రమేశ్, బండారు రామయ్య, చిన్న సైదయ్య, చిన్న సత్యనారాయణ తదితరులున్నారు.

బర్రెను ఢీకొన్న ట్రాక్టర్.. డ్రైవర్ మృతి

మిర్యాలగూడ రూరల్, మే 3 : ట్రాక్టర్ బర్రెను ఢీకొనడంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. ఘటన అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం గేర్‌తండాకు చెందిన రమావత్ గోవర్ధన్ మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం శివారులో వ్యవసాయ పనులను ముగించుకొని ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో కొత్తగూడెం గ్రామం వద్ద గోవర్ధన్ ట్రాక్టర్ బర్రెను బలంగా ఢీ కొనడంతో ఆయనకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. మృతుడి భార్య సాలీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బైక్ అదుపు తప్పి మరొకరు..

కట్టంగూర్, మే 3 : కట్టంగూర్‌లో శుక్రవారం బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆం ధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన సోమపొంగు నాగేశ్వర్‌రావు(33) కూతురు మనీషాతో కలిసి బైక్‌పై హైదరాబాద్ నుంచి స్వగ్రామం బయల్దేరాడు. మార్గమధ్యంలో కట్టంగూర్ గ్రామశివారులోకి రాగానే బైక్‌ను అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి కిందపడడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య రాజ్యం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ కానిస్టేబుల్ బి.వెంకటేశ్వర్లు తెలిపారు.

బీఆర్ఎస్ రోడ్ షోకు బ్రహ్మరథం

- చండూరు, నల్లగొండ రోడ్ షోలకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- పాల్గొన్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు క్యామ మల్లేశ్, కంచర్ల కృష్ణారెడ్డి
- గులాబీ శ్రేణుల్లో జోష్

నల్లగొండ రూరల్, మే 3 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శుక్రవారం రాత్రి నల్లగొండలో నిర్వహించిన రోడ్ షో విజయ వంతమైంది. రోడ్ షోకు నియోజకవర్గం నుంచి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ ర్యాలీలో 30 వేలకు మందికి పైగా పాల్గొన్నారు. ఎన్‌జీ కళాశాల వద్దకు హరీశ్‌రావు రాత్రి 9 గంటలకు చేరుకున్నారు. అక్కడి నుంచి గడియారం సెంటర్ వరకు డప్పు చప్పుళ్లు, కోలాట నృత్య ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలికిన వారిలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, తిప్పన విజయ సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్, దేప వెంకట్‌రెడ్డి

చండూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పక్కన మాజీ మంత్రులు హరీశ్‌రావు,జగదీశ్‌రెడ్డి ,ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

నల్లగొండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి హరీశ్‌రావు, ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

తదితరులు ఉన్నారు

జనసంద్రమైన చండూరు

చండూరు : చండూరులో నిర్వహించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మునుగోడు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దాంతో చండూరు పట్ట ణం గులాబీ జెండాలతో జనసంద్రమైంది. హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సాయంత్రం 5 గంటలకు చండూరు చేరుకున్నారు. కోలాటాలు, గొల్లకురుమల డోలు వాయిద్యాలతో పట్టణమంతా మార్మోగింది. మాజీ మంత్రి హరీశ్‌రావు సాయం త్రం 7 గంటల ప్రాంతంలో స్థానిక డాన్‌బోస్కో కళాశాల ప్రాంతానికి చేరుకోగానే ప్రజల్లో కార్యకర్తలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. అక్కడి నుంచి చౌరస్తా వరకు ర్యాలీతో వచ్చిన హరీశ్‌రావుకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యకర్తలు గులాబీ పూలు చల్లుతూ పటాకులు పేలుస్తూ సెంటర్‌కు తోడుకొని వచ్చారు. అక్కడ కార్యకర్తలు, మహిళలు, రైతులను చూసి ఆయన ఉత్సాహభరితమైన ఉపన్యాసం ఇవ్వడం తో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల ముసుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణాధ్యక్షుడు కొత్తపాటి సతీశ్, కౌన్సిలర్ కోడి వెంకన్న, చిలుకూరి రాధికాశ్రీనివాస్, అన్నెపర్తి శేఖర్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, నాయకులు నకిరేకంటి రామలింగం, అన్నెపర్తి యాదగిరి, తేలుకుంట్ల జానయ్య, రావిరాల నగేశ్, గండూరి నగేశ్ పాల్గొన్నారు.

చండూర్ రోడ్ షోకు హాజరైన ప్రజలు

నల్లగొండలో బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

చండూరురోడ్‌షోలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య

చండూర్‌లో బిల్డింగ్ ఎక్కి మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న అభిమానులు

నల్లగొండలో నేతలకు అభివాదం చేస్తున్న అభిమానులు

నల్లగొండలో హరీశ్‌రావు రోడ్‌షోకు పట్టణంలోని 41వ వార్డు నుంచి బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షురాలు యాట జయప్రకాంరెడ్డి ఆధ్వర్యంలో తరలుతున్న మహిళలు

ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

● కలెక్టర్ హరిచందన

నిడమనూరు : పీఓ, ఏపీఓ ల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ దాసరి హరిచందన

నిడమనూరు, మే 3 : ఎన్నికల సంఘం మార్గదర్శకాలకనుగుణంగా ఎన్నికల విధులను అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీఓ, ఏపీఓ. లకు నిర్వహిస్తున్న రెండ్రోజుల శిక్షణ తరగతుల తీరును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధులను అధికారులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ జె. శ్రీనివాస్, తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, నాయబ్ తాసీల్దార్ రషీద్, మాస్టర్ ట్రైనర్లు జానారెడ్డి, మధు, ఎన్నికల సిబ్బంది దాడి రాజిరెడ్డి, సందీప్, సంపత్, అనిల్ కుమార్ తదితరులున్నారు.

ఇంటి వద్ద ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

కట్టంగూర్ : మండలంలో ఇంటి వద్ద ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. మండలంలో గార్లబాయిగూడెం, చెర్వుఅన్నారం, అయిటిపాముల, పిట్టంపల్లి, పామనుగుండ్ల గ్రామాల్లో శుక్రవారం అధికారులు ఇంటి వద్ద ఓటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయిటిపాములలో నిర్వహిస్తున్న హోమ్ ఓటింగ్ తీరును ఆయన పరిశీలించి మాట్లాడారు. 85 ఏళ్లు పైబడి అర్హులైన వృద్ధులు, దివ్యాంగులకు బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ అకాశం కల్పించిందని తెలిపారు. రెండ్రోజుల పాటు ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తొలి రోజు హోం ఓటింగ్‌కు అర్హత కలిగిన 11 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఆర్ఐ ఎస్.కుమార్‌రెడ్డి, పీఓ, ఏపీఓ, బీఎల్ఓలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఓటు నమోదు చేసుకోవాలి :ఆర్డీఓ

మిర్యాలగూడ,: పోస్టల్ బ్యాలెట్ కోసం అధికారులకు పట్టణంలోని కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు సూచించారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలియేషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈనెల 3 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల మధ్య ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తాసీల్దార్ హరిబాబు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అడవిదేవులపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ కరుణాకర్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున మండలంలోని పోలింగ్ కేంద్రాలను పకడ్బందీగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నరసింహామూర్తి, బీఎల్‌వో కన్యా తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మృతుని కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు.

మిర్యాలగూడ, మే 3: దామరచర్ల మండలం గెరుతండా గ్రామానికి చెందిన రమావత్ గోవర్ధన్ శుక్రవారం తెల్లవారుజామున దామరచర్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆసుపత్రికి వచ్చి గోవర్ధన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకోని కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

పశుపోషణతో రైతులకు అదనపు ఆదాయం

గ్రామస్తులతో వాలంటీర్లు

త్రిపురారం, మే 3: రైతులు వ్యవసాయంతోపాటు పశుపోషణ చేపట్టడంతో ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం డీఎస్ఏ డాక్టర్ సత్యనారాయణ, ఏడీ డాక్టర్ నరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో హైదరాబాద్‌కు వ్యవసాయ యానివర్సిటీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయంతోపాటుగా పశుపోషణ చేపడితే అదనపు ఆదాయంతోపాటు పంటకు కావాల్సిన సేంద్రియ ఎరువులు లభిస్తాయన్నారు. అందులో భాగంగానే సత్యనారాయణపురం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డాక్టర్ సుమాలిని, డాక్టర్ మీనా, డాక్టర్ రంజిత, మండల పశువైద్య అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ శశికళ, ఏఎర్ఎస్ కంపసాగర్ హెడ్ డాక్టర్ లింగయ్య, డాక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

నార్కట్‌పల్లి, మే 3 : మండలంలోని అమ్మనబోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2001–02 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత స్నేహితులంతా కలువడంతో వారు కలిసి మెలిసి ఆడిన ఆటలు, గురువుల పాఠాల బోధనలు.. తరగతి గదులు స్మృతులు, చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వీరారెడ్డి, వల్లభ్, దొడ్డి యాదయ్య, సోమయ్య, భిక్షపతి, వెంకట్ నారా యణ, వెంకట్‌రాజు, రామిరెడ్డి, హామీద్, నవీన్, భిక్షమాచారిలకు మెమెంటోలు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సురేందర్, రవికుమార్, మల్లేశ్, గిరిరాజు, జగన్‌కుమార్, దశరథ, రమేశ్, రవి, సైదులు, యాదగిరి, బాలకృష్ణ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థుల

రైతులకు అందుబాటులో విత్తనాలు

త్రిపురారం, మే 3: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు అందుబాటులో విత్తనాలు ఉన్నాయని, కావాల్సిన వారు తీసుకెళ్లాలని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జేజీఎల్ 24423 25 కిలోల బ్యాగ్ రూ.1100, కేఎన్ఎం 118 25కేజీల బ్యాగ్ రూ.1100, బీపీటీ 5204 సాంబమసూరి 20కిలోల బ్యాగ్ రూ.960, జేజీఎల్ 27356 15 కిలోలు రూ.750 రకాలు అందుబాటులో ఉన్నాయని, మరిన్ని వివరాలకు 7702 544771, 9848430317 నంబర్లను సంప్రదించాలన్నారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

శాలిగౌరారం, మే 3 : శాలిగౌరారం గ్రామానికి చెందిన గుండ్లపెల్లి వెంకన్న(55)వడదెబ్బతో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్న క్రమంలో గురువారం కూడా కూలీ పనికి పోయివచ్చి అస్వస్థతకు గురై శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఉచిత హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం

చిట్యాల, మే 3 : జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని సీనియర్ హాకీ క్రీడాకారుడు కొండ పరమేశ్, గంగాపురం రాములు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31 వరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎలుగు చంద్రశేఖర్, ఉయ్యాల లింగస్వామి, నవీన్ పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

● నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్

నకిరేకల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి

శాలిగౌరారం: అంబారిపేటలో ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నకిరేకల్, మే 3 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డుల్లో మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యల్లపు రెడ్డి సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాచకొండ వెంకన్న, నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, అమీర్‌పాషా, దైద పరమేశ్, నల్లగొండ రాజా, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ కోరారు. మండలంలోని శాలిలింగోటం, అంబారిపేట, తక్కెళ్ళపహాడ్, భైరవునిబండ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, మామిడి సర్వయ్య, పాక యాదయ్య, దుబ్బ వెంకన్న, మామిడి రమేశ్, వేల్పుల నరేందర్, ఈదుల కంటి యాదయ్య, తోట సోమయ్య, నారగోని వీరయ్య, తీగల వెంకన్న, మాగి రవి, రాచకొండ గణేశ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఆడిట్ అభ్యంతరాలపై వివరణ ఇవ్వాలి

● విజిలెన్స్ అధికారి వేణుగోపాల్ రావు

మిర్యాలగూడ రూరల్, మే 3 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2018నుంచి 2023-24 సంవత్సరాల్లో చేపట్టిన పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీల్లో తేలిన అభ్యంతరాలపై 3,4 రోజుల్లో ఆధారాలతో సహా సమాధానాలు ఇవ్వాలని లేకుంటే రికవరీ చేస్తామని ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్ రావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ సిబ్బంది, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులతో